నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

## మదన్ మోహన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**బాన్సువాడ నవంబర్ 27 ప్రభాతవార్త**

బాన్సువాడకు రావాలని కోరిన కాంగ్రెస్ నాయకులు. సోమవారం కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఐటీ సెల్ చైర్మన్ %ఊ% జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ మదన్ మోహన్ ని కలిసిన బాన్స్ వాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఉప ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి %ఊ% మాజీ ఎంపిపి శ్రీనివాస్ గౌడ్ , పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి, దామరంచ సొసైటి చైర్మన్ కమలాకర్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ మాసాని శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అన్వర్, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి ఎక్బాల్, మాజీ సర్పంచ్ గంగారాం, రెడ్డి రాంబాబు, గజ్జెల సాయులు, సంజీవ్ రెడ్డి, అమృత్, తులసిరామ్, హన్మగౌండ, ముత్యాల కృష్ణ,పృథ్వి, రాజేశ్వర్, భూమ్ రెడ్డి కలిసి బాన్సు వాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం గురించి చర్చించడం జరిగింది. మధన్ మోహన్ నాయకత్వములో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని మీరు బాన్సువాడ మీద దృష్టి పెట్టాలని నాయకులు మధన్ మోహన్ ని కొరినారు. మధన్ మోహన్ మాట్లాడుతూ మీరు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని బాన్సువాడలో కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యత తీసుకుంటానన్నారు.శ్రీనివాస్ గౌడ్ ఉప ఎన్నికల్లో మంచి ఓట్లు సాధించారని కాంగ్రెస్ పార్టీలో మళ్ళీ చురుకుగా పాల్గొంటున్నందుకు కాంగ్రెస్ పార్టీకి శుభపరిణామమని తన అనుభవం పార్టీకి అవసరమని వర్ని ఉమ్మడి మండలానికి ఎంపీపీ గా పనిచేశారని తన ఈరోజు నన్ను కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఒక్క సంవత్సరం పార్టీ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రేవంత్ రెడ్డి నాయకత్వములో కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకు వెళ్దాం అని నాయకులకు సూచించారు. కష్టపడే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి



**మోపాల్, ప్రభాతవార్త 27, నవంబర్**

ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు మోపాల్ మండల్ లో ధర్నా చేసి ఎస్ఐ గారికి మెమొరండం ఇవ్వడం జరిగింది విషయం ఇందల్వాయి మండల కేంద్రంలో బంజారా ప్రజలు వారు కొనుగోలు చేసుకొని అందులో ఏర్పాటు చేసుకున్న మా ఆరాధ దైవాల జెండా గద్దెలను కూల్చివేతకు పాల్పడిన మైనార్టీ దొంగలను కఠినంగా శిక్షించి భారత రాజ్యాంగ దినోత్సవం రోజున ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరం కూల్చివేత జరిగిన స్థలంలోనే మా ఆరాధ దైవాల జెండాలను తక్షణమే నిర్మాణం చేయించాలాని %ూ×దీూ% మోపాల్ మండల శాఖ తరపున తరపున డిమాండ్ చేస్తున్నాము. ఈ విషయంను గురించి ఈరోజు మోపాల్ మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన ధర్న కార్యక్రమంలో పాల్గొన్న మండలంలోని తండాల బంజారా ప్రజలు,నాయకులు %ూ×దీూ ూ% జనరల్ సెక్రెటరీ శ్రావణ్ కుమార్ %ూ×దీూ% యువజన అధ్యక్షులు ఇందల్ సర్పంచ్ గోకుల్ సింగ్ పరుశురాం ఆరానిక్ సెక్రెటరీ సురేష్ నాయక్ ఉప సర్పంచ్ బాలు నాయక్ రమేష్ నాయక్ ప్రకాష్ నాయక్ నరేందర్ నాయక్ గుడి పూజారులు చరణ్ మహారాజ్ చందర్ మహారాజ్ తండా నాయక్ మేగ్య నాయక్ బలరాం నాయక్ కిషన్ నాయక్ మోహన్ నాయక్ తిరుమల్ నాయక్ సరియా నాయక్ లు, కార్య వర్గ సభ్యులు మరియు బంజారా సంఘాల ప్రతినిధులు పాల్గొని దాదాపుగా 5 గంటలు శాంతి యూత నిరసన తెలుపుతూ ధర్న కార్యక్రమం నిర్వహించిన వారందరిని అభినందిస్తు.... మోపాల్ %ూ×దీూ% తరపున ధన్య వాదాలు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వెంటనే మా ధైవాల జెండా గద్దెలను 30 నవంబర్ 2022 వరకు పునర్నిర్మాణం చేపట్టాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ధర్న కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరసన కార్యక్రమాలు చేపడతామని తదుపరి కార్యక్రమాలకు జటిలమైనవిగా ఉంటాయని హెచ్చరిస్తున్నాము.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్



**బిక్కనూర్, ప్రభాతవార్త :**

మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఏదుల్ మియా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఏదుల్ మియా మృతికి గల వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ తరపున అన్ని వేళలా అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రి గోపాల్, ఉప సర్పంచ్ బిక్షపతి, టిఆర్ఎస్ పార్టీ యూత్ విభాగపు మండల అధ్యక్షుడు బుర్రి రంజిత్ వర్మ, నాయకులు మద్ది స్వామి, ఎంపీటీసీ లీలావతి బాలా గౌడ్, కర్నాల మల్లేశం, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అమరావతి సిద్ధిరామిరెడ్డి పెద్ద ఎత్తున గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు ప్రభుత్వ విప్ భూమి పూజ



**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో 44వ జాతీయ రహదారి పక్కన నూతనంగా ప్రతిష్ఠించనున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజను రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగాన్ని రచించిన రోజున ఆయన విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేష్ మంజుల మల్లారెడ్డి, ఉప సర్పంచ్ బిక్షపతి, ఎంపీటీసీ లీలావతి బాలా గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ మద్ది స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రి గోపాల్, టిఆర్ఎస్ పార్టీ యూత్ విభాగపు అధ్యక్షుడు బుర్రి రంజిత్ వర్మ, నాయకులు కార్నల మల్లేశం, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అమరావతి సిద్ధిరామిరెడ్డి, అటవీ సంరక్షణ సమితి అధ్యక్షుడు గౌరీగారి రాజిరెడ్డి, సముద్రాల రాజు, అంబేద్కర్ సంఘ నాయకులు శాంతి కుమార్ పాల్గొన్నారు.

## అయ్యాల సంతోష్‌ను సన్మానించిన సంఘ సభ్యులు



**బాన్సువాడ నవంబర్ 27 ప్రభాతవార్త**

అయ్యాల సంతోష్‌ను ఆదివారం సన్మానించిన అంబేద్కర్ సంఘ సభ్యులు. బాన్సువాడ మండల పరిధిలోని దేశాయిపేట్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కామారెడ్డి జిల్లాకు మూడవసారి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నికైనా డాక్టర్ అయ్యాల సంతోష్ ను అంబేద్కర్ సంఘ సభ్యులు శాలువా,బుక్ తో సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు న్యాలకంటి చిన్న గంగారాం మాట్లాడుతూ అయ్యాల సంతోష్ ఎస్సీ, ఎస్టీ ఉపా ధ్యాయుల సమస్యలపై పోరాటంలో, హక్కుల సాధనకై తన సమయాన్ని కేటాయిస్తారని,అందుకే మూడవ సారి రాష్ట్ర అధ్యక్షుడు కొంగల వెంకట్, ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం అభినందనీయం అని ,ఇలాంటి మరెన్నో పదవులు పొందాలని,మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని, అయ్యాల సంతోష్ చేస్తున్న కృషిని గుర్తించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మా ఊరు పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద పెద్ద సాయిలు,డాక్టర్ రాములు, ఉపాధ్యాయులు రాజు,జంగం ప్రశాంత్,ఆసుకుల సంజీవ్, న్యాలకంటి సంతోష్, శంకర్, ఆసుకుల రాములు, బందారి సైదయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాన్ని దర్శించుకున్న సిద్ధ రామేశ్వర నగర్ ప్రజా ప్రతినిధులు



**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండలంలోని సిద్ధ రామేశ్వర నగర్ గ్రామ సర్పంచ్ జనగామ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు ఆదివారం మేడ్చల్ జిల్లా కీసరగుట్టలోని శివాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జనగామ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖసంతాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. సర్పంచ్ వెంట గ్రామనికి చెందిన నాయకులు రమేష్, ఎంపీటీసీ దుర్గ బాబు, నర్సింలు, ప్రసాద్, రాజు తదితరులు ఉన్నారు.



**ఇందల్వాయి ప్రభాతవార్త**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్ర నవంబర్ 28న మధ్యాహ్నం 12 గంటలకు భైంసా టౌన్ లోని పార్టీ బైపాస్ రోడ్ %% జంక్షన్ వద్ద సంగ్రామ యాత్ర ప్రారంభోత్సవ సభలో మహారాష్ట్ర ఉప ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు. బిజెపి కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి ఈ సభను దిగ్విజయం చేయాల్సిందిగా మనవి.

### భగవద్గీతను ఉర్దూ భాషలోకి తర్జుమా చేసిన..

## ఫాతిమాను అభినందించిన సభాపతి



**బాన్సువాడ, నవంబర్ 27, ప్రభాతవార్త**

భగవద్గీతను ఉర్దూ భాషలోకి తర్జుమా చేసిన ఫాతిమాను ఆదివారం అభినందించిన తెలంగాణ శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిని నివాసంలో కలిసిన భగవద్గీతను ఉర్దూ భాషలోకి తర్జుమా చేసిన ఫాతిమా. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన ముస్లిం యువతి ఫాతిమా భగవద్గీత పై ఇష్టంతో ఇంగ్లీషు లో పూర్తిగా చదివి అర్థం చేసుకుని ఉర్దూ భాషలోకి తర్జుమా చేసారు. మొత్తం 18 అధ్యాయాల లోని 700 శ్లోకాలను తర్జుమా చేసినట్లు తెలిపిన ఫాతిమా.. ఈసందర్భంగా ఫాతిమా మాట్లాడుతూ. భగవద్గీత హిందువులది మాత్రమే కాదు అందరిది. అందరూ తప్పనిసరిగా భగవద్గీత చదవాలి. అన్ని గ్రంధాల సారం జ్ఞానము మత సామరస్యం కోసం అందరం కృషి చేయాలి. అన్ని మత గ్రంధాలలో శాంతిగా బ్రతకాలని మాత్రమే ఉన్నది, హింస లేదు. ఈసందర్భంగా స్పీకర్ పోచారం ఫాతిమాకు వ్యక్తిగతంగా రూ. 50,000 ల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా భవిష్యత్తులో ఫాతిమాకు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. బాన్సువాడ సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఫాతిమా తండ్రి హైమద్ ఖాన్ లు ఉన్నారు.

## గోశాలకు వ్యాపారవేత్త విరాళం



**బోధన్, నవంబర్27 ప్రభాతవార్త :**

బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివ మందిరం ఆవ‌ఇలోని గోరక్ష సేవా సమితి అభివృద్ధి కొరకు పట్టణంలోని శివ హార్డ్వేర్ దుకాణం యజమాని వ్యాపారవేత్త శివకుమార్ ఆదివారం లక్ష ఒక వెయ్యి రూపాయలను గోశాల కమిటీ వారికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గోశాల కమిటీ వారు గోసేవకై విరాళం అందజేసిన శివకుమార్ కు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గోశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తోడ్పాటునందించాలని గోరక్ష సేవా సమితి అధ్యక్ష, కారదర్శులు నేపాల్ సింగ్, వినోద్ పట్వారీ లు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొచ్చెర మైసమ్మకు మొక్కులు తీర్చుకున్న డిసిసిబి చైర్మన్



**నసుల్లాబాద్ నవంబర్ 27 (ప్రభాతవార్త)**

నస్రుల్లాబాద్ మండల పరిధిలో ఆదివారం రోజున మైలారం గ్రామ శివారులో వెలసిన కొచ్చెరి మైసమ్మ కు మొక్కులు తీర్చుకున్న డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారు కు మొక్కిన ముడుపులను చెల్లించారు అన్ని గ్రామాల ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలు కల్పించారు భక్తులకు కోరికలు తీర్చే మైసమ్మ తల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలంలోని ఎంపీపీ లు సొసైటీ చైర్మన్లు జెడ్పిటిసిలు సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త లు నాయకులు అందరూ పాల్గొన్నారు.

## షిండేపై దుష్ప్రచారం చేస్తే ఊరుకోం



**బిచ్కుంద, ప్రభాతవార్త**

అభివృద్ధి ప్రదాత యువ నాయకుడైన జుక్కల్ ఎమ్మెల్యే షిండేపై సోషల్ మీడియాలో ఇతరంత్ర ప్రచార మాధ్యమంలో దుష్పరిచారం చేస్తే తగిన బుద్ధి చెప్తామని బిచ్కుంద మండల ఐటీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు మచిలీని మనిషి శెండి పైన జుక్కల్ నియోజకవర్గం ప్రజల గురించి ముచ్చట్లుగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని ఆయన నిరంతరం పోరాటం చేస్తూ 24 గంటలు శ్రమిస్తూ జుక్కల్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్న అసెంబ్లీ సమావేశాల్లో సైతం అభివృద్ధి కొరకు తమ గొంతును వినిపిస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక కొందరి ఎమ్మెల్యే సెండేపై దుష్పరిచారాం చేయడం మంచిది పద్ధతి కాదు అన్నారు ఇప్పటికీ అప్పటికి చలమాని అవుతున్న కొందరు రాజకీయ నేతలు తమ స్థానం ముప్పు పొందడం కొరకు షిండే తప్పుడు ప్రచారం చేస్తున్నారని అని ఆరోపించారు

## వైఎస్ఆర్‌టీపీ నాయకుల సంబరాలు



**బోధన్, నవంబర్27 ప్రభాతవార్త :**

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల చేస్తున్న ప్రజాప్రస్థానం పాదయాత్ర నేటితో 3500 కిమీ.పూర్తి అయిన సందర్భంగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి, రాష్ట్ర అధికార ప్రతినిధి సత్యవతి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గౌతమ్ ప్రసాద్‌లు ఆనందోత్సవాల నడుమ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ ఒక మహిళ ప్రజాప్రస్థానం పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ 3500 కిమీ. పూర్తి చేయడం చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. షర్మిల తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యలను గొంతెత్తి చాటుతుందని కొనియాడారు. ఈ సందర్భంగా బోధన్ మండలం పంటకుర్దు గ్రామ సీపీఐ పార్టీ నాయకుడు శ్రీనివాస్ తో పాటు 14 మంది కార్యకర్తలు బోధన్ మండల అధ్యక్షుడు జగన్ గౌడ్ నాయకత్వంలో వైఎస్ఆర్టీపీ లోకి రావడం జరిగింది. వారికి బోధన్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గౌతమ్ ప్రసాద్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం గౌతమ్ ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేయాలన్నారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండల అధ్యక్షులు గంగామణి, మౌనిక, శోభ బోధన్ పట్టణ అధ్యక్షులు యూనుస్, నాయకులు సరోజ, లత, సతీష్, ధర్మ, రుకుంబాయి,పాల్గొన్నారు.

## ఫత్లాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే పర్యటన



**బిచ్కుంద, నవంబర్ 27, ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని బిజెపి అధ్యక్షురాలు మరియు జుక్కల్ మాజీ శాసనసభ్యురాలు అరుణ తార గారు ఫత్లాపూర్,కందర్పల్లి మరియు రాజుల్లా గ్రామాలలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు మరియు 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులను ఓటరు దరఖాస్తు చేసుకోవాలని అవగాహన కల్పించారు. మరియు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్‌కీ బాత్ ప్రోగ్రాం విక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు%ఊ% జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతార గారు ,మరియు బిచ్కుంద మండల బిజెపి అధ్యక్షులు పెరుగు కిష్టారెడ్డి,జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి జాదవ్ పండరి,హన్మంత్ పటేల్ ,సంతోష్ రెడ్డి ,బీజేవైఎం మండల కార్యదర్శి మచ్కురి నవీన్, కమ్మరి హన్మండ్లు,విట్టల్,గ్రామ పెద్దలు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ



**బిచ్కుంద నవంబర్ 27 ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన వడ్ల గంగామణి భర్త సంగన్న గారికి ఎంపీపీ అశోక్ పటేల్ జడ్పిటిసి ఎన్ భారతీయ రాజు చేతులు మీదుగా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మండల తెరాస పార్టీ అధ్యక్షులు వెంకటరావు దేశాయ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జున పటేల్ సొసైటీ ఉపాధ్యక్షులు యాదవ రావు కల్లాలి మాజీ సర్పంచ్ సంజు పటేల్ మెక్కా సర్పంచ్ నవాజ్ సీనియర్ నాయకులు లంబడి మాణిక్ లంబాడి శంకర్ హాజీ లక్ష్మణ్ మాజీ సర్పంచ్ శంకర్ పటేల్ బిచ్కుంద వార్డ్ మెంబర్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



**జుక్కల్ నవంబర్ 27 ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని పెద్ద ఎడిగి గ్రామపంచాయతీలో ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమం లో 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకులు తప్పకుండా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జుక్కల్ గిర్ధవార్ రామ్ పటేల్ అన్నారు శనివారం రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జుక్కల్ మండ లంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని పోలింగ్ బూత్ కేంద్రాలను తనిఖీ చేసి నూతన ఓటరుగా నమోదు చేసుకున్న యువ కుల నుంచి ఫారం 6 ు తీసుకొన్నారు ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాముఖ్యము వివరించి ఓటరుగా నమోదు చేసు కునేందుకు 17 ఏళ్లు నిండిన వారు కూడా ముందస్తుగా ఓటర్ నమోదు కు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు అలాగే ఓటర్ జాబితాలో ఓటర్ యొక్క పేరును పరిశీలించిన ఏమైనా మార్పులు అవసరమనుకుంటే ఫారం 8 ద్వారా సరి చేసుకోవచ్చని సూచించారు.

# బీడీ కార్మికుల సమస్యలపై పోరాటం

**కామారెడ్డి ప్రభాతవార్త**

తెలంగాణ బహుళ జన బీడీ కార్మికసంఘం ఆధ్వర్యంలో నవంబర్, 28,నుండి తెలంగాణ రాష్ట్రములోని బీడీ కార్మికుల స్థితి గతులపై సర్వే ప్రారంభిస్తామని. తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యస్, సిద్దిరాములు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులు, ప్యాకర్లు, బట్టి, చటన్,తదితరులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై,2022, నవంబర్ 28,నుండి తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో సర్వే ప్రారంభం చేస్తున్నాట్లు పేర్కొన్నారు. ముందు గా నవంబర్ 28, సోమవారం(రేపటి) నుండి కామారెడ్డి జిల్లా లో ప్రారంభం చేస్తున్నట్లు ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రం లో ఉన్న బిఎల్ టీయూ, జిల్లా కార్యాలయం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యస్, సిద్దిరాములు విలేకరుల సమావేశంలో ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రములో బీడీ పరిశ్రమ ప్రారంభం అయి దాదాపు 120,సంవత్సరాలు అవుతుందనీ,మన రాష్ట్రంలో దాదాపు 10,లక్షల మంది,దేశంలో 60,లక్షల మంది,కార్మికులు బీడీ పరిశ్రమపై అదరాపడి జీవిస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ పరిశ్రమ లో పనిచేయు కార్మికుల కు ప్రత్యామ్నాయ ఉపాది కల్పించకుండా ,బీడీ పరిశ్రమ పై లేనిపోని ఆంక్షలు విధించి కార్మికుల కు ఉపాధి దెబ్బ తీస్తుందన్నారు. ఈ రోజు బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులు,ప్యాకర్లు, బట్టి చటన్, తదితరులు అనేక సమస్యలను ఎదుర్కొంటారు. వారి స్థితి గతులపై ప్రతీ గ్రామంలో అన్ని కంపెనీల కర్ఖాణలు, బీడీ సెంటర్లు తిరిగి సర్వే లు చేస్తున్నాట్లు ఆయన పేర్కొన్నారు. , యూనియన్ సర్వే బృందం కు బీడీ కార్మికులు, ప్యాకర్లు, బట్టి చటన్



తదితర కార్మికులు సహకారించి,నిర్బయంగా మీ సమస్యలను మా సర్వే బృందంకు చెప్పాలని, ఇటీవల బీడీ కార్మికులకు కొత్త పి ఎఫ్,నెంబర్లకు బీడీ టేకేదార్లు కొందరు వెల రూపాయలు తీసుకుని కొత్త పి ఎఫ్, నెంబర్లు ఇస్తున్నట్లు కొన్ని పత్రికలో వార్తలు వచ్చాయి. ఆ సమస్యలు ఏమైనా ఉంటే ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్న నిర్భయంగా మా సర్వే బృందంకు చెప్పినట్లు అయితే ఆ సమస్యలను పరిష్కరించడానికి మా యూనియన్ కార్మికుల పక్షణ పొరాడుతుందన్నారు. , బీడీ కార్మికుల సర్వే బృందంకు వచ్చిన సమస్యలపై భవిషత్లో దిర్గాకాళింగా పోరాటం చేస్తామని ,రాష్ట్ర అధ్యక్షులు యస్, సిద్దిరాములు ప్రకటించారు. ఈ సమావేశంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం,అంజనేయులు,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, గంగా మణి, జిల్లా ప్రధానకార్యదర్శి కమ్మరి సదానందం పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న పాదయాత్రను విజయవంతం చేయండి

**బోధన్ ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో తీన్మార్ మల్లన్న 7200 ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాదయాత్రలను రాష్ట్ర ప్రజలు విజయవంతం చేయాలని రుద్రూర్ మండల తీన్మార్ మండలం 7200 కన్వీనర్ అశోక్ ,కో కన్వీనర్ గంగారం అన్నారు. నిజాంబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య, వైద్య, ప్రతి ఒక్క విషయంలో సత్వర న్యాయం జరగడం కోసం తీన్మార్ మల్లన్న ఎంతో మహత్కరమైన పాదయాత్రను కొనసాగిస్తున్నారని అన్నారు, ఇట్టి పాదయాత్రలో ప్రతి ఒక్కరూ విజవంతం చేయాలని కోరారు, కొద్ది రోజుల తర్వాత రుద్రూర్ మండల కేంద్రంలో కూడా పాదయాత్ర వస్తుందని అన్నారు, ఇట్టి పాదయాత్రను ప్రజలు విజయవంతం చేయడానికి ప్రజలందరూ సన్నద్ధంగా ఉండాలని కోరారు, రుద్రూర్ మండలంలో, రుద్రూర్ మండలంలోని ప్రతి ఒక్క గ్రామంలో తీన్మార్ మల్లన్న 7200 కమిటీని విజయోత్సవం చేస్తామని అన్నారు, అన్ని వర్గ ప్రజలు ఈ కమిటీలు చేరడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు, తీన్మార్ మల్లన్న



7200కు మహిళలు కూడా మద్దతు ఇస్తామని కమిటీలో చేరడానికి తాము ముందు ఉన్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో గాండ్ల సాయిలు, సోనీ, మహిళ మూర్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలకు జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

**కామారెడ్డి ప్రభాతవార్త**

హైదరాబాదులో శనివారం జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలకు కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు తరలి వెళ్లారు. జర్నలిస్టుల సమస్యల సాధనకై టి డబ్ల్యూ జేఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సోమయ్య, బసవ పున్నయ్య జర్నలిస్టులను సూచించారు. ఉదయం 10 గంటలకు హైదరాబాద్ జిల్లాలో ర్యాలీ నిర్వహించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్కడే అధికారులు మంజూరు చేయాలని బస్సులు ఇవ్వాలని, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని , ఆరోగ్య భీమా కల్పించాలని తదితర డిమాండ్ల సాధనకై ర్యాలీలో నినాదాలు చేశారు. అనంతరం అనంతరం ఆర్టిసి కళ్యాణమండపంలో సభ నిర్వహించారు. ఈ సభలో పలువురు మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం సరైన వసతులు కల్పించాలన్నారు. హైదరాబాద్ కు తరలి వెళ్లిన వారిలో కృష్ణమాచారి, కృష్ణమూర్తి ,మోహన్, కరుణాకర్, ప్రవీణ్ గౌడ్,




సిద్ధ గౌడ్ ,భాస్కర్, లింగం, కృష్ణ, రాజేందర్, సురేష్, ప్రవీణ్, శ్రీకాంత్, సాయిబాబా, మురళి, శ్రీకాంత్ తదితరులు తరలి వెళ్లారు.

# శాస్త్ర విద్యాసాధనకై పోరాడుదాం

**జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ప్రసాద్ రావు**






**బోధన్ ప్రభాతవార్త**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోధన్ పట్టణంలోని మహర్బా ఫంక్షనల్ జిల్లా 22వ మహాసభను నిర్వహించుకోవడం జరిగింది. ఈ మహాసభ ప్రారంభానికి ముందు సంస్థ చిహ్నామైన బిగిపిడికిలి జెండాను జిల్లా అధ్యక్షులు ఆర్ గౌతమ్ కుమార్ ఆవిష్కరించారు అనంతరం మహాసభను ప్రారంభించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ప్రసాద్ రావు హాజరై వారు మాట్లాడుతూ విద్యార్థులు అశాస్త్రీయ భావజాలాన్ని విడనాడి శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు ప్రజలను పాలకులు మూఢవిశ్వాసాలతో ముంచి వారి పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు , విద్యార్థులు తగిన చైతన్యంతో సైన్స్ నీ నమ్ముకోవాలని సూచించారు. మరొక వక్త జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ రావు గారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉందని విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ అనుకున్న లక్ష సాధనకై నిరంతరం కృషి చేయాలని ముఖ్యంగా గుట్టుక మధ్యము పొగాకు లాంటి కి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య గారు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో విద్యార్థుల పాత్ర మరువలేనిదని విద్యార్థుల త్యాగాల మీదనే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు విద్యార్థుల త్యాగాల మీద గద్దెనెక్కిన టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు సరిపడా సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని మండిపడ్డారు ఎన్నికల్లో ఇచ్చిన కేజీ టు పీజీ ఉచిత విద్య అమలుకు వెంటనే ప్రభుత్వం పూనుకోవాలని తెలిపారు విద్యారంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపుల్లో సరిపడా న్యాయం చేయట్లేదని విద్యా రంగాన్ని ప్రైవేటు కార్పొరేట్ రంగాలకు అప్పజెప్పే పనిలో ఉన్నారని ఆవేదన వ్యక్తపరిచారు వెంటనే పాలకులు విద్యారంగాన్ని ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగేలా అందుకు తగిన నిధులు కేటాయించేలా ఉండాలని లేనిపక్షంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నడిపి భూమయ్య గారు కూడా ప్రసంగించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్ గౌతమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు నడిపింటి కార్తీక్, సాయి కృష్ణ, సహాయ కార్యదర్శి సంతోష్ , ప్రిన్స్, కోశాధికారి పవన్, లతోపాటు జిల్లా నాయకులు సాయినాథ్ , మహేందర్ , దేవిక. మరియు 200 మంది ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# ఓటరు నమోదు కార్యక్రమం



**గాంధారి, ప్రభాతవార్త**

గాంధారి మండలంలో ఓటరు నమోదు కార్యక్రమంపై స్పెషల్ క్యాంపెనింగ్ డే సందర్భంగా గాంధారి మండలంలోని మాధవపల్లి ,గాంధారి గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించడం జరిగినది. ఓటర్ నమోదుపై సంబంధిత అధికారులకు, ఓటర్ నమోదు కార్యక్రమం పై ఇంటింటి సర్వే చేస్తూ ఓటర్ నమోదు కార్యక్రమం లో చేయాల్సిన కార్యక్రమాలను సూచన చేయడం జరిగినది. ముఖ్యంగా నూతన ఓటర్లను నమోదు అయ్యేటట్టుగా సూచనలు చేయడం జరిగినది. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో శ్రీను,వారి వెంబడ తహసిల్దార్ఎన్.గోవర్ధన్ ,డిప్యూటీ తాసిల్దార్ రవీందర్, అర్ ఐ, గాంధారి ఎంపిటిసి శ్రీను, కో ఆప్షన్ నెంబర్ ముస్తఫా, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ బిఎల్వోలు ,పాల్గొనడం జరిగింది.

# దక్షిణ ప్రాంగణంలో భారత రాజ్యాంగ దినోత్సవం

**బిక్కనూరు, ప్రభాతవార్త**

మండలంలోని స్థానిక బిటిఎస్ చౌరస్తా వద్దఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణంలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజ్యాంగం కల్పించిన హక్కు లను సద్వినియోగం చేసుకోవాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీకాంత్‌గౌడ్, కిషన్ ,డాక్టర్ రాజేశ్వరి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలులో పెద్ద మల్లారెడ్డి సొసైటీ ముందంజ

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండలంలోని పెద్ద మల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ పరిధిలోని పెద్ద మల్లారెడ్డి, కంచర్ల, అయ్యవారిపల్లి, మల్లు పల్లి,ఇసన్నపల్లి,భగిర్తిపల్లి గ్రామాలలో రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటివరకు 60 వేల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని రైతుల నుండి సేకరించడం జరిగిందని సింగిల్ విండో సొసైటీ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలగోని రాజా గౌడ్ సూచించారు. ఆయన మాట్లాడుతూ గతంలో నష్టాల్లో ఉన్న సింగిల్ విండో సొసైటీని రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సహాయంతో అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామని ఆయన వివరించారు. సింగిల్ విండో సొసైటీ పరిధిలోని ఆరు గ్రామాల రైతులు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కు రుణపడి ఉంటారని ఆయన అన్నారు. సొసైటీ పరిధిలో 6 కేంద్రాలలో కొనుగోలు జరుగుతున్నాయని మరో 40 వేల క్వింటాళ్ల వరి ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

# రాష్ట్ర సీనియర్ వాలీబాల్ పోటీలకు కలిగోట్ క్రీడాకారులు





**ప్రభాతవార్త, జక్రాన్‌పల్లి:**

రాష్ట్ర సీనియర్ వాలీబాల్ పోటీలకు జక్రాన్ పల్లి మండలం కలిగోట్ గ్రామానికి చెందిన రాకేష్ , వెంకటేష్ ,నికిత ,కృతిక ,ఎంపికైనట్లు పి ఈ టి యాదగిరి ,ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఈనెల 27వ తేదీ నుండి 30 వరకు జరిగే ఈ వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన నలుగురిని సర్పంచ్ చేతన విజయ్ రెడ్డి, ఎంపిటిసి జయగిరిధర్ గౌడ్, ఉప సర్పంచ్ నాయిక రాజు, ఎస్ఎంసి చైర్మన్ సత్యనారాయణ గ్రామ కమిటీ సభ్యులు, వాలిబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హనుమంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లేష్ గౌడ్, కాంతి గంగారెడ్డి ,పిడి పవన్ అభినందించారు.





# సెంట్రల్ లైటింగ్ మంజూరు

**బిచ్కుంద : ప్రభాతవార్త**

మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ కొరకు నిధులు 12 కోట్ల రూపాయలతో 2.8 కిలోమీటర్లు, 50 బై 50 ఫీట్లతో డబల్ రోడ్డు బిచ్కుందలో మంజురు కావడంతో తెరాస నాయకులు బాణ సంచాలతో మిఠాయిలతో సంబరాలు జరిపారు. జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి మన జుక్కల్ శాసనసభ్యులు హను మాన్ సిందే తోనే జుక్కల్ అభివృద్ధి చెందుతుందని. బిచ్కుంద మం డల అధ్యక్షులు అశోక్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ పటేల్, జెడ్పిటిసి నాల్చర్ రాజు, సొసైటీ చైర్మన్ నాల్చారి బా లాజీ, మార్కెట్ చైర్మన్ మల్లికార్జున్ పటేల్, బసవరాజ్ పటేల్, మం డల తెరాస పార్టీ అధ్యక్షులు వెంకట్రావు దేశాయ్, చేతన్, పోతుల అరుణ్, మాణిక్, విశాల్ తెరాస నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెల్ప్ డెస్క్ ప్రారంభించిన సీపీ

**నిజామాబాద్ సిటీ – ప్రభాతవార్త:**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పోలీస్ స్టేషన్ల సిబ్బందికి ఉమెన్స్ హెల్ప్ డెస్క్ శిక్షణ కార్యక్రమాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కే ఆర్ నాగరాజు ప్రారంభించారు. నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిపి నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నరన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మహిళల రక్షణకు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. అపదలో, సంక్షోభంలో ఉన్న పిల్లలను గురించి చైల్డ్ లైన్ 1098 కు సమాచారం అందించి సంప్రదించాలని, మహిళలు, పిల్లలు ఏ విధమైన హింసకు గురైన ఉమెన్ హెల్ప్ లైన్ 181 ను సంప్రదించాలని కోరారు. మహిళల భరోసాకు ఉమెన్స్ హెల్ప్ డెస్క్ నిర్వహిస్తున్నామన్నారు.

# గోసంగిలు రాజకీయంగా ఎదగాలి

**సీనియర్ న్యాయవాది అడ్లురి శ్రీనివాస్**




**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**

నిజామాబాద్ జిల్లాలోని బైపాస్ రోడ్డులో గల గోసంగి సంఘ భవనంలో ఏర్పటుచేసిన గోసంగిలకు రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన దిశ కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాది అడ్లూరీ శ్రీనివాస్ మాట్లాడుతూ గోసంగి లు రాజకీయంగా ఎదగాలని అప్పుడే రిజర్వేషన్ ఫలాలు, సంక్షేమ పథకాలు అందిపుచ్చుకుంటరాని రాజకీయాల్లోకి రాని కులం పతనానికి నిదర్శనం అని మహనీయులు అన్న మాటలు గోసంగిలు గుర్తు చేసుకోవాలనీ అన్నారు. జిల్లా గోసంగి సంఘం అధ్యక్షులు గంధం రాజేష్ మాట్లాడుతూ గోసంగిలు రాబోయే శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేల జిల్లా గోసంగి సంఘం ప్రోత్సహిస్తుందని దానికి ఇప్పటి నుండి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నిరగొండ బుచ్చన్న, ఎస్సి ఉప కులాల జిల్లా అధ్యక్షులు గంధం బుద్దిరాజు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పరశురామ్, జిల్లా గోసంగి ప్రదానకార్యదర్శి రాసరి నరేష్, నాయకులు పత్రీ సురేష్, గంధం పురుషోత్తం, ఈర్లల వెంకట రమణ, గంధం ఆనంద్, కొండపల్లి రమేష్, కొండపల్లి పోశెట్టి, డొక్కా సాయిబాబు లతో పాటు పెద్ద సంఖ్యలో గోసంగి నాయకులు పాల్గొన్నారు.



# దుర్గా రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**కామారెడ్డి ప్రభాతవార్త**

బిబిపెట్ మండలం జనగామ వాస్తవ్యులైన హైకోర్టు న్యాయవాది దుర్గారెడ్డి మృతిచెందగా ఆదివారం ఆయన స్వగృహంలో చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి సోదరుడైన ప్రముఖ వ్యాపారవేత్త సుభాష్ రెడ్డిని పరమార్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, బీబీపేట ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ కప్పెరా రవీందర్ రెడ్డి, జనగామ మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బోదస్ సాయికుమార్, ఎల్లం ఉన్నారు.



# అయ్యప్ప ఆలయంలో పడిపూజ

**కామారెడ్డి ప్రభాతవార్త**

కామారెడ్డి పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో పడిపూజ, భిక్షను అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో నిర్వ హించారు. దాదాపు 250 మంది స్వాములు,400 సివిల్ స్వాములు ఈ పడిపూజ బిక్షలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు చీల ప్రభాకర్ గుప్తా, అన్న ప్రసాద సేవా సమితి అధ్యక్షులు నస్కంటి శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి యాదా అంజయ్య గుప్త, కోశాధికారి కూర శ్రీనివాస్ గుప్తా, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు పిప్పిరి శ్రీనివాస్ గుప్తా, కౌన్సిలర్ మొటూరి శ్రీకాంత్ గుప్తా, రాజు, శ్రీనివాస్, వలపిశెట్టి భాస్కర్ కొడిప్యాకసాయిరాం,స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి నిజామాబాద్ జిల్లాపై సీఎం సమీక్ష

**నిజామాబాద్ సిటీ ప్రభాతవార్త**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు, పెండింగ్ పనుల పై సీఎం కేసీఆర్ ఆదివారం సమీక్ష నిర్వహించారు. జిల్లా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి,ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి ,బిగాలా గణేష్ గుప్తా,ఎమ్మెల్సీ కవిత, కలెక్టర్ నారాయణ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన స్పీకర్

**నస్రుల్లాబాద్, ప్రభాతవార్త**

నసురుల్లాబాద్ మండలం నసురుల్లాబాద్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుండవార్ బాలకృష్ణ గుండెపోటుతో ఆకాలగా మరణించారు. ఇట్టి విష యాన్ని తెలుసుకున్న రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి, నసురు ల్లాబాద్ గ్రామానికి చేరుకొని మృతుడు గుండావర్ బాలకృష్ణ వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి కల్పించాలని స్పీకర్ అన్నారు. స్పీకర్ మాట్లాడుతూ ఆయన మృతితో టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు కలిగిందన్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలు మరవలేనివని అన్నారు.స్పీకర్‌తో పాటు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెరిక శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ ఎంపిటిసి, కంది మల్లేష్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, లక్ష్మీనారాయణ గౌడ్, గ్రామ సర్పంచ్ అరిగేసాయిలు ,వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఎల్‌ఓసి మంజూరు

**బోధన్, ప్రభాతవార్త :**

బోధన్ నియోజకవర్గం ఎడపల్లి మండలంలోని జానకంపెట్ గ్రామానికి చెందిన పద్మ అనారోగ్యంతో బాధపడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు భారమై బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ ను సంప్రదించడం జరిగింది. ఇందుకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే షకీల్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2,50,000 రూపాయలను మంజూరు చేయించి, మంజూరు పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందింపజేశారు.